# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 25-01-2024**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2024-01-25 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2024-01-26 | 2024-01-27 | 2024-01-28 | 2024-01-29 | 2024-01-30 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 0.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 31.6 | 31.8 | 32.0 | 31.7 | 32.2 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 18.7 | 18.4 | 18.6 | 18.8 | 18.5 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 86 | 88 | 87 | 83 | 84 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 48 | 46 | 50 | 45 | 49 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 6 | 6 | 6 | 6 | 6 |
| గాలి దిశ (డిగ్రీ) | 210 | 210 | 210 | 210 | 210 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 3 | 2 | 3 | 2 | 3 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో పొడి వాతావరణం నెలకొని వుండి గరిష్ఠ ఉష్ణోగ్రత 31-32 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 18-19 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుతం వేరుశనగలో ఆకుముడత ఆశించే అవకాశం వుంది. నివారణగా క్వినాల్ ఫాస్ 2.0 మి.లీ. లీ.నీటికి చొ.న. పిచికారి చేయాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

ప్రస్తుతం వరిలో అగ్గి తెగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా ట్రైసైక్లోజోల్ 0.6 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు వేరుశనగ పంటలో పొగాకు లద్దె పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా • పొగాకు లద్దె పురుగు గ్రుడ్డు మరియు లార్వా దశలను ఏరి నాశనం చేయాలి. • ఎకరాకు 4 ఫిరోమోన్ ఎరల చొ.న. పొలంలో అక్కడక్కడా వుంచి పురుగు ఉధృతిని గమనించాలి. • పొలంలో ఎకరాకు 20 చొ.న. పక్షి స్థావరాలను ఏర్పరచాలి. • ఎన్.పి.వి. ద్రావణాన్ని ఎకరాకు 200 ఎల్.ఇ. చొ.న పంట పై పిచికారి చేయాలి. • పురుగు ఉధృతిని బట్టి థయోడికార్బ్ 1 గ్రా. లీ. నీటికి (లేక) నొవల్యురాన్ 1 గ్రా. లీ. నీటికి లేక ఎమామెక్టిన్ బెంజోయేట్ 0.2 గ్రా. లీ. నీటికి చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు వరిలో సుడిదోమ ఆశించేందుకు అవకాశం వుంది. నివారణగా పైమెట్రోజిన్ 0.6 గ్రా. (లేదా) డైనోటిఫురాన్ 0.4 గ్రా. (లేదా) ట్రైఫ్లూమిజోపైరిమ్ 0.48 మి.లీ. / లీ. నీటికి చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు వరిలో ఆకుముడత ఆశించేందుకు అవకాశం ఉన్నందున నివారణగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా. (లేదా) అసిఫేట్ 1.5 మి.లీ./ లీ. నీటికి చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి. |
| కంది | ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అపరాలలో కాయ తొలిచే ఈగ ఆశించేందుకు అవకాశం ఉన్నందున నివారణగా మొదటి విడతగా మొనోక్రోటోఫాస్ 1.6 మీ.లీ., ఈగ ఉధృతి అధికంగా ఉన్నట్లయితే థయోక్లోప్రిడ్ 0.25 మి.లీ./ లీ. నీటికి చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| ఫీల్డ్ బీన్ | ప్రస్తుత వాతావరణం చిక్కుడు జాతి పంటలలో పేను బంక ఆశించడానికి అనుకూలం. నివారణగా డైమీథోయేట్ 2 మి.లీ. (లేక) ఇమిడక్లోప్రిడ్ 0.3 మి.లీ./ లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |